بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّ اَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 29

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

వార్షిక చందా 300/-రూ॥

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

19 జుల్ హజ్ 1437 హి.ఖ, 22 తబూక్ 1395, హి.శ, 22 సెప్టెంబర్ 2016

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తఆలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ ఆతలా అనుక్షణం హుజూర్‌ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం ధర్మమును బలవంతముగా వ్యాపింపజేయలేదని నేను ఇప్పుడు కూడ తెల్పుచున్నాను. వారు (స) ఇతరులను భయభ్రాంతులకు గురిచేసి ఇస్లాంను స్వీకరింప జేయుటకు ఖడ్గమును చేత బూనలేదు. శత్రువులు ప్రారంభించిన యుద్ధమును ఎదుర్కొనుటకే వారు (స) యుద్ధం చేసిరి. ఎందుకనగా మక్కా వాసులు ఇస్లాంను పూర్తిగా నామరూపాలు లేకుండ చేయుటకే యుద్ధమును ప్రారంభించిరి. అట్టి పరిస్థితులలో తమను తాము రక్షించుకోవడం కోసం ఖడ్గం చేత పట్టనిచో మరేమి చేయవలసి యుండెను.**

**ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

2వ ప్రశ్న, హుజూర్ గారు వందలు గాకుండ వేల చోట్లలో హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును వ్యాపింప జేయుటకు ఖడ్గమును చేతపట్టలేదని వ్రాయడం జరిగినది, కాని అబ్దుల్ హకీం కు వ్రాసిన లేఖలో మాత్రం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం ప్రచారం కొరకు నేలపై రక్తపు ఏరులను పారించెను అని వ్రాయడం జరిగినది, ఇందులో గల అంతర్యం ఏమిటి?

సమాధానం: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం ధర్మమును బలవంతముగా వ్యాపింపజేయలేదని నేను ఇప్పుడు కూడ తెల్పుచున్నాను. వారు (స) ఇతరులను భయభ్రాంతులకు గురిచేసి ఇస్లాంను స్వీకరింప జేయుటకు ఖడ్గమును చేత బూనలేదు. ఇందులో రెండు అంశాలు గలవు. (1) శత్రువులు ప్రారంభించిన యుద్ధమును ఎదుర్కొనుటకే వారు (స) యుద్ధం చేసిరి. ఎందుకనగా మక్కా వాసులు ఇస్లాంను పూర్తిగా నామరూపాలు లేకుండ చేయుటకే యుద్ధమును ప్రారంభించిరి. అట్టి పరిస్థితులలో తమను తాము రక్షించుకోవడం కోసం ఖడ్గం చేత పట్టనిచో మరేమి చేయవలసి యుండెను. (2) రెండవది పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ యుద్ధాలు ప్రారంభం కావడానికి కొన్ని సంవత్సరముల క్రితమే ఎవరైతే ఈ ప్రవక్తను స్వీకరించరో వారిని అల్లాహ్ తాలా శిక్షించునని భవిష్యవాణి చేయడమైనది. ఆ శిక్ష ఆకాశం పరంగానైన, లేక నేల పరంగానైన కావచ్చును. లేదా ఎవరైతే ఖడ్గమును చేత పట్టెనో వారిని ఖడ్గముతోనే నివారించడం కావచ్చును. ఈ అంశంపై అనేక భవిష్యవాణీలు కూడ గలవు. అవి వాటి సమయానుకూలంగా పూర్తి గావించ బడినవి. నేను అబ్దుల్ హాకీంకు వ్రాసిన లేఖలో కూడ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మాత్రమే వ్రాయడం జరిగినది. ఒకవేళ ప్రవక్తలను స్వీకరించడం అనివార్యము కానిచో అల్లాహ్ తాలా తన ప్రవక్త కోసం మక్కా వాసుల రక్తంను ఏరుల వలే ప్రవహింప జేయునంతగా పౌరుషంను ఎందుకు ప్రదర్శించాడు?. ఇస్లాం స్వీకరించుమని ఎవరిని కూడ ఒత్తిడి చేయలేదనుట కూడ వాస్తవమే. కాని పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఎవరైతే ఈ ప్రవక్తను తిరస్కరించెదరో మరియు దూషించెదరో వారు దైవ శిక్ష వలన నాశనం చేయబడుదురని వాగ్దానం ఉన్నందున మరియు ఆ తిరస్కరించువారే ప్రథమముగా ఖడ్గమును చేత బూనినందున, వారిని శిక్షించుటకు ఈ కార్యమునకు శ్రీకారం చుట్టవలసి వచ్చినది. తద్వారా ఖడ్గం చేత బూనిన వారు ఖడ్గంతోనే హతులైరి. ఒకవేళ ప్రవక్తలను తిరస్కరించుట దేవుని దృష్టిలో సాధారణ విషయమే అయినచో, తిరస్కరించినను వారికి విముక్తి లభించుట సాధ్యమే అయినచో ఆ విధముగా శిక్షించవలసిన అవసరం ఎందుకు వచ్చినది?. వారిని శిక్షించిన విధమునకు ఉదాహరణ కూడ ప్రపంచములో మరెక్కడ లభించదు. "ఇంయకు కాజిబన్ ఫఅలైహి కజిబుహు వ ఇంయకూ సాదికన్ యుసిబ్‌కుం బఅజల్లజి య ఇద్ కుం" అనగా ఈ ప్రవక్త అసత్యుడైనచో స్వయంగా నాశనమగును. ఒకవేళ సత్యవంతుడే అయినచో మీ కోసం నిర్ధారించిన శిక్షను గూర్చి వాగ్దానాల ప్రకారం వాటిని కొందరిపై +పూర్తి చేయడం జరుగుతుంది.

ఇచట ఆలోచించవలసిన విషయం ఏమనగా ఒకవేళ దేవుని ప్రవక్తను విశ్వసించడం అనివార్యము కానిచో, విశ్వసించని వారిని దేవుడు ఎందుకు శిక్షించును?. గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా బలవంతముగా తమ ధర్మమును స్వీకరింప జేసుకొనుట మరియు ఖడ్గమును చేతబూని ముసల్మానులుగా మార్చుకొనుట ఈ రెండు వేరు వేరు విషయములు. కాని ఒక వ్యక్తి సత్యవంతుడైన దైవ ప్రవక్తను ధిక్కరించుట, వారితో పోరాడుట, వారిని కష్టపెట్టుట మరో విషయం. ఎవరైన ఇస్లాంను స్వీకరించనందుకు శిక్షించబడరు. కాని ఒకరు ఇస్లాంను వీడి, ప్రవక్తను ద్వేషిస్తు, మరో వైపు వారితో పోరాడుటకు ఉత్సాహం చూపువారిని శిక్షించవచ్చును. ఒకవేళ అతను మరల ఇస్లాంను స్వీకరించినచో ఆ శిక్ష వారి నుండి రద్దు చేయబడుతుంది. ఈ విషయమునే మరో చోట అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేసెను. "ఇన్నల్లజీన కఫరూ బి ఆయాతిల్లాహి లహుం అజాబున్ షదీద్ వల్లాహు అజీజున్ జుంతికాం" (ఆలే ఇమ్రాన్) అనగా ఎవరైతే అల్లాహ్ తాలా సూక్తులను తిరస్కరించెదరో వారి కొరకు కఠిన శిక్ష నిర్ణయించబడినది. దేవుడు ప్రతీకారం తీర్చుకొనుటలో గొప్పవాడు. ఈ సూక్తి ద్వార తెలియనది ఏమనగా ఈ సూక్తిలో కూడ తిరస్కరించు వారికి శిక్ష నిర్ధారించబడినది. కావున వారిని శిక్షించుట కూడ అనివార్యము. అందుకే ఖడ్గంతో అల్లాహ్ తాలా వారిని శిక్షించెను. పవిత్ర ఖుర్‌ఆన్‌లో మరొక చోట ఇలా కలదు. "ఇన్నమా జజా ఉల్లజీన యుహారిబూనల్లాహ వ రసూలహు వ యస్ అవ్‌న ఫిల్ అర్‌జి ఫసాదన్ అం యుకత్తలు అవ్ యుసల్లబూ అవ్ తుకత్తఅ అయిదీహిం వ అరుజులుహుం మిన్ ఖిలాఫిన్ అవ్ యున్‌ఫౌ మినల్ అర్‌జి జాలిక లహుం ఖిజియుం ఫిద్దునియాఁ వలహుం ఫిల్ ఆఖిరతి అజాబున్ అజీం" (అల్ మాఇదా) అనగా అల్లాహ్ మరియు అతని ప్రవక్తతో పోరాడు వారికి, భూమిపై ఉపద్రవం సృష్టించు వారికి శిక్ష నిర్ధారించబడినది. ఆ శిక్ష ఏమిటనగా వారిని హతమార్చడం లేదా వారిని సిలువపైకి ఎక్కించడం, లేదా వారి కాళ్ళు చేతులను భిన్నంగా తీసివేయడం, లేదా వారిని బహిష్కరించి చెరసాలలో బంధించడం. ఇది ప్రపంచపరంగా వారికి శిక్ష, కాని పరలోకంలో వారికి ఇంతకన్న ఘోరమైన శిక్ష విధించబడును. కావున దేవుని దృష్టిలో మన ప్రవక్త ఆదేశాలను దిక్కరించుట, వారితో పోరుడుట ఒకవేళ సాధారణమైన విషయమే అయినచో దైవారాధన గల తిరస్కృతుల (అనగా యూదులు) తిరస్కారం మరియు ధిక్కారం వలన వారిపై ఇంత పెద్ద శిక్షను అనగా వారికి అనేక విధాలుగా మరణ శిక్ష విధించుమని దైవ గ్రంథములో ఎందుకు పేర్కొనబడినది?. ఎందుకు వారిని ఇంత ఘోరంగా శిక్షించడం జరిగినది?. అంతేగాక వారు ఇరువురు ఇటు వైపు నుండి, అటువైపు నుండి దైవారాధకులే, వారిలో ఎవరు కూడ విగ్రహారాధకులు లేరు. అయిన కూడ యూదులపైన ఏ మాత్రం దయ చూపలేదు. అట్టి సాధువులను కూడ కేవలం ప్రవక్తను తిరస్కరించినందుకు, ప్రవక్తతో పోరాడినందుకు వారిని శిక్షించడం జరిగినది. కొన్ని సందర్భాలలో ఒక్క రోజే వేల సంఖ్యలో= యూదులను సంహరించడం జరిగినది. వాస్తవానికి వారు తమ ధర్మమును కాపాడుకొనుటకే తిరస్కరించిరి. పోరాటం చేసిరి. వారి దృష్టిలో వారు ఖచ్చితమైన సాధువులు మరియు ఒకే దేవుడిని ఆరాధించేవారు.

కాని ఇచట గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ఆ యూదులను మీరు ఇస్లాంను స్వీకరించుము అని వేల సంఖ్యలో హతమార్చలేదు. వారు ప్రవక్తతో పోరాడుటకు ముందుకు వచ్చారు, అందుకే వారు దేవుని దృష్టిలో సంహరించబడుటకు అర్హులైనారు, నీటి ప్రవాహం వలే వారి నెత్తుటి ఏరులను నేలపై ప్రవహింప జేయడం జరిగినది. కేవలం ఏకేశ్వర వాదంను అనుసరించుటయే చాలినచో యూదుల తప్పిదం లేకుండెను. వారు కూడ దైవారాధకులే, వారు కేవలం తిరస్కరించి, పోరాడినందుకే వారు దేవుని శిక్షకు ఎలా అర్హులగుదురు.

+ కొందరే అని ఎందుకు ప్రస్తావించడం జరిగినదనగా నిబంధనలతో కూడిన శిక్ష అందరికి వర్తించదు. కొందరు క్షమాపణలు కోరుకున్నచో వారు శిక్ష నుండి బయట పడుదురు.

= యూదులలో బనూ ఖురైజాకు చెందిన యువకులు ఒక్క రోజే వేల సంఖ్యలో సంహరించబడిరి, వారి సంఖ్యను గూర్చి చరిత్రలో అనేక భిన్నభిప్రాయాలున్నవి, కొందరు 400 అని తెలుపగా మరి కొందరు 700, 800, 900 అని వ్రాసిరి. ఇంతకు పైన కూడ సంహరించబడినట్లు ఉల్లేఖనంలు కూడ ఉండవచ్చును, అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇచట 10 వందల సంఖ్యలో అని వ్రాసిరి. అందువలన వ్రాయువారు 10 వేల సంఖ్యలో అని వ్రాసిరి. అంతేగాకా ఈ పుట చివరలో వేల సంఖ్యలో అని పేర్కొనిరి, అధిక సంఖ్యలో అని దాని అర్థం, వారు అనేక చోట్ల అనేకుల చేతిలో యుద్ధాలలో మరణించిరి. సర్వం అల్లాహ్‌యే ఎరుగును.

(హఖీ ఖతుల్ వహీ, రూహానీ ఖజాయిన్ 22, పుట 159-162)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

**ఈ కాలములో ఆధ్యాత్మిక యుద్ధ ఉదాహరణము అవసరమున్నది.**

ఏ కాలములో మనమున్నామో అందులో బాహ్య యుద్ధము ఏ మాత్రం అవసరం లేదు. ఈ తుది కాలములో ఆధ్యాత్మిక యుద్ధ ఉదాహరణలు చూపవలసిన అవసరమున్నది. ఆధ్యిత్మిక పోటీ ఉద్దేశించబడెను. ఎందుకనగా ఇప్పుడు అంతర్గత మార్గభ్రష్టము, నాస్తికమునకు పెద్ద పెద్ద సామాగ్రి, ఆయుధములు సిద్ధము చేయబడినవి. కనుక వీటిని ఎదురించుటకు ఇటువంటి ఆయుధములే అవసరముండెను. ఇప్పుడు శాంతి, సంధి ఏర్పడిన కాలము. మనకు అన్ని విధాలా సౌఖ్యము, విశ్రాంతి గలదు. స్వతంత్రముగా ప్రతి వ్యక్తి తన మతమును వ్యాపించవచ్చును, ప్రచారము చేయవచ్చును, ఆజ్ఞలను పాటించవచ్చును. ఇస్లాం శాంతికి నమ్మకము కలిగించును, వాస్తవానికి శాంతి, సంధి, సామరస్యమునకు ఇస్లామే ప్రతిరూపము. అది ఈ కాలములో శాంతి, స్వతంత్రలో అప్పటి ఆదాహరణలను ఎందుకు చూపదలచును ? కనుక నేటి రోజులలో అదే రెండవ ఉదాహరణ నలగా ఆధ్యాత్మిక కృషిని చూపవలసిన అవసరమున్నది.

که حلوا چو یکبار خورد ند و بس

(హల్వా ఎంత తియ్యగున్నను ఒక్క సారి మాత్రమే తినగలరు.)

**వర్తమాన కాలములో జిహాద్ :**

మరో ముఖ్యమైన విషయమేమనగా ఆ మొదటి ఉదాహరణను కూడ చూపవలసిన అవసరముండెను. అనగా అప్పుడు ధైర్యమును ప్రదర్శించవలసి యుండెను. ఎందుకనగా ఆ కాలములో అది అన్నిటికంటే ప్రియమైన, ఇష్టమైన లక్షణముగా యుండెను. ఇప్పుడు యుద్ధము ఒక కళ రూపమును దాల్చినది. దూరము కూర్చొని కూడ ఒక వ్యక్తి ఫిరంగి, తుపాకి కాల్చవచ్చును. కాని ఆ కాలములో ఖడ్గముల ముందు నిలిచిన వారినే వీరులుగా భావించేవారు. కాని నేటి యుద్ధ కళ పిరికిపందుల వేశమైనది. ఇప్పుడు వీరత్వముతో పనిలేదు. నేడు నూతన యుద్ధ పరికరములు, క్రొత్త ఫిరంగిలు కలిగి యుండి నడిపే యోగ్యత గల వ్యక్తే సఫలమగును. విశ్వాసుల రహస్య వీరత్వమును బహిరంగపరచుటయే ఆ యుద్ధముల లక్ష్యముండెను. అల్లాహ్ కోరినట్లు దానిని ఎంతో ఉత్తమముగా బహిర్గతపరచెను. ఇప్పుడు దాని అవసరము లేదు. ఎందుకనగా ఇప్పుడు యుద్ధము కళ, మోసము, కుట్రగా మారినది. క్రొత్త క్రొత్త యుద్ధ ఆయుధములు, మోసపూరిత కళ ఈ అమూల్య, గర్వించదగ్గ నైపుణ్యమును మట్టిలో కలిపినది. ఇస్లాం ఆరంభ కాలములో సంభవించిన రక్షనాత్మక, బాహ్య యుద్ధముల అవసరము ఎందుకొచ్చినదనగా ఇస్లాం సందేశము అందించే వారు నిదర్శనములు, సాక్ష్యములతో సమాధానమిచ్చే బదులు ఖడ్గముతో సమాధానమివ్వబడిరి. అందుకే విధిలేక ఖడ్గమునకు సమాధానము ఖడ్గముతోనే చెప్పబడెను. కాని నేడు ఖడ్గముతో సమాధానమివ్వక కలము, నిదర్శనములతో ఇస్లాంపై విమర్శలు చేయబడును. అందుకే ఈ కాలములో ఖడ్గపు కార్యమును కలముతో తీసుకొని, రచనతో ఎదురించి వ్యతిరేకులను ఓడించదలచెను. కనుక ఇప్పుడు కలమునకు ఖడ్గముతో సమాధానమిచ్చుటకు ప్రయత్నించుట ఎవరికి తగదు. گر حفظ مراتب نکنی زندیقی (స్థాయిని గుర్తించని వ్యక్తి అవిశ్వాసి అగును.)

**ఇప్పుడు కలము అవసరమున్నది:**

ఇప్పుడు ఖడ్గము కాదు కలము అవసరమున్నది. మన వ్యతిరేకులు ఇస్లాంపై సంధించిన అనుమానములు, వివిధ విజ్ఞాన, కుట్రలతో అల్లాహ్ సత్యమైన ధర్మముపై దాడి చేయదలచిరి. కలముతో కూడిన ఆయుధము ధరించి ఈ సామాన్య విద్యా ప్రగతి మైదానములో దిగి, ఇస్లాం ఆధ్యాత్మిక ధైర్యము, అంతర్గత శక్తి మహిమను చూపాలని అతడు నన్ను సూచించెను. నేనెలా ఈ మైదానములో దిగగలను. ఇది కేవలం అల్లాహ్ అనుగ్రహము. నా లాంటి బలహీన వ్యక్తిచే అతని ధర్మ గౌరవము వ్యక్తమగుటకు అల్లాహ్ ఆశించుట అతని అనుగ్రహమే. నేనొక సారి ఇస్లాం పై వ్యతిరేకులు చేసిన ఆ విమర్శలు, దాడులను లెక్కించినాను. వాటి సంఖ్య నా ఆలోచన, అంచనా ప్రకారము మూడు వేల వరకు చేరినది. ఇప్పుడు ఆ సంఖ్య ఇంకా పెరిగి యుండవచ్చును. మూడు వేల వరకు విమర్శలు ఎదురయ్యే విధముగా ఇస్లాం పునాది ఇంత బలహీనముగా యున్నదని ఎవరు ఊహించకూడదు. ఈ విమర్శలు అవివేకుల, బుద్ధిహీనుల దృష్టిలో విమర్శలు. నేను మీకు సత్యముగా తులుపునదేమనగా నేను ఈ విమర్శలను లెక్కించిన చోటనే ఈ విమర్శలలో అరుదైన సత్యనిదర్శనములున్నవని గమనించినాను. అవి అవివేకము వలన విమర్శకులకు కనిపించలేదు. వాస్తవానికి అంధుడైన విమర్శకుడు వచ్చి నిలిచిన చోటనే సత్యముల, జ్ఞానముల రహస్య నిధి యుండుట అల్లాహ్ పరిజ్ఞానము.

**మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశము:**

సమాధి చేయబడిన నిధులను వ్యక్తపరచుటకు, ఈ కాంతివంతమైన వజ్రములపై విసరబడిన అపవిత్ర, మలినమైన బురదతో కూడిన విమర్శలకు సమాధానమిచ్చుటకు అల్లాహ్ నన్ను పంపెను. పవిత్ర ఖుర్ఆన్ గౌరవమును ప్రతి దుష్టమైన శత్రువు విమర్శ మచ్చ నుండి పవిత్రము, పరిశుద్ధము చేయుటకు అల్లాహ్ ఇప్పుడు ఎంతో ఉత్సాహముతో యున్నాడు.

వ్యతిరేకులు మనపై కలముతో దాడి చేయదలచిన ఈ పరిస్థితులలో మనము వారితో యుద్ధమునకు దిగుట ఎంత అవివేకమగును. ఇటువంటి స్థితిలో సమాధానముగా ఎవరైనా ఇస్లాం నామమున యుద్ధము, జగడమునకు దిగినచో అతడు ఇస్లాంను అపనిందకు గురిచేయు వాడగునని నేను మీకు స్పష్టముగా తెలుపుచున్నాను. ఉద్దేశము లేకుండానే, అనవసరముగా ఖడ్గము లేపుట ఇస్లాం ఉద్దేశము లేకుండెను. యుద్ధముల తీరు ఇప్పుడు కళగా మారినందున ధార్మికముగా లేవు. వీటి ఉద్దేశములు ప్రాపంచికమైనవి. కనుక విమర్శకులకు సమాధానమిచ్చే బదులు ఖడ్గము చూపుట ఎంత దౌర్జన్యమగును. కాలముతో పాటు ఇప్పుడు యుద్ధ తీరు మారినది. కనుక మొట్టమొదటగా తమ హృదయము, మెదడుతో పని తీసుకొని, ఆత్మలను పవిత్రము చేసుకోవలసిన అవసరమున్నది. నిజాయితి, దైవభీతితో అల్లాహ్ సహాయమును ఆశించవలెను. ఇది అల్లాహ్ ఖచ్చితమైన, గట్టి చట్టము. ముస్లిములు కేవలము మాటలతో, నోటి మాటలతో పోటీలో సఫలము, విజయము ఆశించినచో సాధ్యము కాదు. అతడు నిజమైన దైవభీతిని కోరును, సత్యమైన పవిత్రతను ఇష్టపడును. అందుకే ఇట్లనెను. إِنَّ اللّٰهَ مَعَ الَّذِينَ اتَّقَوا وَّالَّذِينَ هُم مُّحْسِنُونَ (అన్నహ్ల్:129) అనగా 'నిశ్చయముగా అల్లాహ్, ధర్మమును పాటించువారి, మేలు చేయువారితో నుండును'.

(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 37,38 ఎడీషన్ 2003)

**ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ**

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

**"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"**

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా కృపానుసారము గత వారము అహ్మదియ్య జమాఅత్ ఇంగ్లాండ్ (జల్స సాలానా) వార్షిక సభ నిర్వహించబడెను. ప్రపంచ పరిస్థితుల దృష్ట్య, శాంతి, భద్రతల మధ్య వార్షిక సభ నిర్వాహణ కొనసాగవలెననే అనేక వ్యాకులతలు కల్గినను ఎంతో ఉత్తమ రీతిలో మూడు రోజులు గడిచినవి, సభ ముగిసినది. అల్ హందులిల్లాహ్.

ఇంగ్లాండ్ దేశంలో వర్తమాన ఖలీఫ ఉంటున్నందున ఒక విధముగా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ వార్షిక సభ కూడ అంతర్జాతీయ్య స్థాయిగా నిర్వహించబడుతుంది. అన్ని దేశాల ప్రతి నిధులు ఈ వార్షిక సభలో పాల్గొంటారు. స్వచ్ఛంద సేవకుల సేవా కార్యక్రమాలు, ఏర్పాట్లు రెండూ కూడ ఈ సంవత్సరము అంతర్జాతీయ్య స్థాయికి చేరుకున్నవి.

శ్రమదాన కార్యక్రమము కూడ అంతర్జాతీయ్య స్థాయికి ఎదిగినది. ప్రపంచములోని వివిధ దేశములల నుండి సేవకులు వస్తారు. అమెరికా యువకులలో అధికులు సభ కన్న ముందే పనులు ప్రారంబించినారు. కెనడాకు చెందిన 150 మంది యువకులు సభ తరువాత వైండప్ పనులు చేసినారు. సభా కార్యక్రమాలు, సేవలు చేయువారు కూడ మౌనంగా ప్రచారం చేయుదురు. మనము లెట్రిచర్స్ పంచిపెట్టుట లేదా ఇతర సాధనాల ద్వారా చేసిన ప్రచారం కన్న అనేక రేట్లు ఎక్కువగా మౌన ప్రచారం ప్రభావం చూపుతుంది.

చిరునవ్వు చిందిస్తు ఇతరులతో కలగొలుపు తనంతో ముచ్చటిస్తు కనిపించే బాలలు, ఇతరుల బాష తెలియకున్న స్వాగతం పలకడం, అతిథులకు వారి బాషలోనే ఏదో ఒక విధముగా నచ్చజెప్పుటకు ప్రయత్నించడంను చూస్తుంటే నిజమైన సోదర భావమునకు ఈ మహా సభ ఒక గొప్ప ప్రతీక అని తెలుస్తుంది.

వాస్తవానికి ఈ సభల ముఖ్యోద్ధేశము జమాఅత్ సభ్యుల సంస్కరణయే అయినను ఇతరులు కూడ ఈ సభలలో పాల్గొనుట వలన ప్రచారమునకు నూతన మార్గములు తెరుచుకుంటున్నాయి.

ఎం,టి,ఏ మరియు ఇతర ఆఫ్రికన్ చానల్స్ ద్వారా ఆఫ్రికాలో ప్రసారాలు చేయబడినవి. యు, కే వార్షిక సభా కార్యక్రమాలను మొదటిసారిగా ఎం,టి,ఏ ఇంటర్నేషనల్ ఆఫ్రికా ద్వార ప్రసారం చేయబడినవి. తూర్పు, పశ్చిమ ఆఫ్రిక నుండి వందల మంది సభ విజయోత్సవ శుభాకాంక్షాలు కూడ తెల్పిరి.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 19 ఆగస్టు 2016 ( 19 జహూర్ 1395 హి.షు) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ـ مٰلِكِ يَوْمِ الدِّينِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ـ

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ـ

అల్లాహ్ తాలా కృపానుసారము గత వారము అహ్మదియ్య జమాఅత్ ఇంగ్లాండ్ (జల్స సాలానా) వార్షిక సభ నిర్వహించబడెను. ప్రపంచ పరిస్థితుల దృష్ట్య, శాంతి, భద్రతల మధ్య వార్షిక సభ నిర్వాహణ కొనసాగవలెననే అనేక వ్యాకులతలు కల్గినను ఎంతో ఉత్తమ రీతిలో మూడు రోజులు గడిచినవి, సభ ముగిసినది. అల్ హందులిల్లాహ్. అల్లాహ్ తాలా ఇక ముందు కూడ అన్ని రకాల ఇబ్బందులు, నష్టముల నుండి జమాఅత్‌ను రక్షించు గాకా!

సభ ఆధ్యాత్మిక వాతావరణ స్థితిగతుల ప్రభావములను జమాఅత్ సభ్యులు, ఇతరులు అందరు వ్యక్తపర్చినారు. వారు పొందిన అనుభూతులను, వాటి ఫలితాలను అల్లాహ్ తాలా సదా కొనసాగించును గాకా!. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇస్తామని మనము చేసిన ప్రతిజ్ఞ మనపై ప్రభావము చూపిన విషయమును ఎల్లప్పుడు తమ జీవిత భాగములుగా చేసుకుంటామని అల్లాహ్ తాలాతో చేసిన వాగ్దానము ప్రకారము అతని ఆస్థానములో మోకరిల్లుచు శాశ్వతముగా అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపు వారమగుదుము గాక!

ఓ అల్లాహ్! నీ శుభముల వర్షము ఎలాగైతే మనపై కురుస్తున్నదో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు ఇవ్వబడిన అనేక శుభవార్తలను ఎలాగైతే పూర్తి చేయుచున్నావో అవి మా ఏదేని తప్పిదముల, అసమర్థత, అనర్హత వలన మా జీవిత భాగములు కాకుండా పోకూడదని మనము సదా దుఆలు చేయవలెను. ఓ అల్లాహ్ ! సత్కార్యముల శక్తి నీ కరుణ వలనే లభించును. వాటిని కొనసాగించు శక్తి కూడ నీ అనుగ్రహం వలనే లభించును. మేము మా లోపాలను కేవలం నీ అనుగ్రహంతోనే జయించగలము. మా చిరు ప్రయత్నాలలో కూడ ఎల్లప్పుడు శుభములు కురిపించుము. నిన్ను సదా గుర్తు చేసుకునే, నీకు కృతజ్ఞతలుగా యుండే దాసులలో మమ్ము చేర్చుము. అని కూడ దుఆలు చేస్తుండాలి. అంతేగాకా అల్లాహ్ తాలా ఆదేశమును "ల ఇన్ షకర్తుం ల అజీదన్న కుం" (ఇబ్రాహీం: 8) అనగా మీరు కృతజ్ఞత తెలిపినచో నేను తప్పక అధికంగా ప్రసాదించెదము. మీరు కృతఘ్నత తెలిపినచో నిశ్చయముగా నా శిక్ష చాలా కఠినమైనదని గుర్తు చేసుకుంటు అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపే దాసులుగా యుండవలెను.

సభ కార్యక్రమాలు అల్లాహ్ తాలా కృపానుసారము సభ కన్న ముందే ప్రారంభమగును. ఈ పనులు చేయుటకు , శ్రమదానము కొరకు యువకులు, బాలలు, పెద్దలు తమను తాము సమర్పించు కొందురు. ఈ పనులు జల్సాకు 3 వారముల ముందు నుండి ప్రారంభమై, జల్సా తదుపరి రెండు వారముల వరకు సామాగ్రిని యధాతథంగా భద్రపర్చునంత వరకు కొనసాగును. ఎంతో శ్రమతో, వినమ్రతతో ప్రజలు శ్రమదానము చేస్తారు. అనంతరం సభలలో డ్యూటిలు కూడ చేస్తారు.

ఇంగ్లాండ్ దేశంలో వర్తమాన ఖలీఫ ఉంటున్నందున ఒక విధముగా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ వార్షిక సభ కూడ అంతర్జాతీయ్య స్థాయిగా నిర్వహించబడుతుంది. అన్ని దేశాల ప్రతి నిధులు ఈ వార్షిక సభలో పాల్గొంటారు. స్వచ్ఛంద సేవకుల సేవా కార్యక్రమాలు, ఏర్పాట్లు రెండూ కూడ ఈ సంవత్సరము అంతర్జాతీయ్య స్థాయికి చేరుకున్నవి. గత సంవత్సరము కెనడా నుండి శ్రమదానము కొరకు యువకులు వచ్చిరి. కాని వారి సంఖ్య తక్కువగా ఉన్నందున, వారందరు క్రొత్తవారైనందున వారి నుండి పూర్తి స్థాయిలో సేవలు తీసుకోలేకుంటిమి. సేవకులు తక్కువ సంఖ్యలో ఉన్నందు వలన సరైన ప్రణాళిక కుడా రూపొందించలేదు. కాని ఈ సంవత్సరము కేవలం పటిష్ఠమైన ప్రణాళికయే కాకుండ గత సంవత్సరము కన్న అధికముగా సేవకులు తమను తాము సేవలకై అంకితం చేసుకోవడం వలన చాలా ఉన్నతమైన, ఉత్తమమైన రీతిలో సేవలు అందించినట్లు నీకు సమాచారం ఇవ్వబడినది. అంతేగాకుండా ఈ సంవత్సరము అమెరికా నుండి కూడ యువకులు శ్రమదానం కొరకు వచ్చిరి. కావున ఇప్పుడీ శ్రమదాన కార్యక్రమము కూడ అంతర్జాతీయ్య స్థాయికి ఎదిగినది. ప్రపంచములోని వివిధ దేశములల నుండి సేవకులు వస్తారు. అమెరికా యువకులలో అధికులు సభ కన్న ముందే పనులు ప్రారంబించినారు. కెనడాకు చెందిన 150 మంది యువకులు సభ తరువాత వైండప్ పనులు చేసినారు. యు, కే కు చెందిన జాతియ యువకుల

అధ్యక్షుల వారు నాతో ఇట్లనిరి: ఇతర దేశాల నుండి వచ్చిన యువకులు కేవలం కష్టపడడమే గాక ప్రణాళిక బద్ధంగా పనులు చేస్తు చాలా తక్కువ సమయంలోనే పనులన్నింటిని పూర్తి చేసినారు. అల్లాహ్ తాలా వీరందరికి గొప్ప ప్రతి ఫలము నొసంగు గాకా! శ్రమదానము చేసిన, డ్యూటీలు చేసిన ఇంగ్లాండ్ యువకులు, బాలలు కూడ మన కృతజ్ఞతలకు అర్హులే. వారు కూడ చాలా కష్టపడి పని చేసినారు. ఎల్లప్పుడు చేయుదురు. సభలో పాల్గొనుటకు వచ్చిన అతిథులు డ్యూటీలు ఇచ్చె యు, కే కు చెందిన యువకులకు, బాలలకు, వారి నిర్వాహకులకు, అదే విధముగా కెనడా, అమెరికాకు చెందిన సేవకులకు కూడ కృతజ్ఞులు కావలెను. అన్నింటిని మించి ఈ పశ్చిమ దేశాలలో పుట్టి, పెరిగిన యువతి యువకులు నిస్వార్థంగా సేవ చేయుటకై ముందుకు వచ్చినందుకు మనమందరము అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపవలెను.

సభకు వచ్చిన అతిథుల సేవల కొరకై ఇంగ్లాండ్‌కు చెందిన యువతి, యువకులు, స్త్రీలు, పురుషులు, బాలలు సుమారు ఆరు వేల మంది నియమించబడిరి. ఇంతపెద్ద సంఖ్యలో సేవకులను అందించుట ఇదంతయు అల్లాహ్ తాలా అనుగ్రహమే, మరుగుదొడ్ల పరిశుభ్రత నుండి భోజనము వండుట, వడ్డించుట, సభా ప్రాంగణములోని వివిధ పనులు సెక్యూరిటి, పార్కింగ్, ఇతర వలసతులను కల్పించుట, వాటినన్నింటిని మరల ఒక చోటకు చేర్చుట వంటి పనులు ఎంతో నైపుణ్యముతో, ప్రణాళిక బద్ధముగా నిర్వహించారు. ప్రపంచములో మనకు ఇలాంటి దృశ్యములు మరెక్కడ కనిపించవు. కావున ఈ సేవకులు మన హృదయపూర్వక కృతజ్ఞతలకు ఎంతో అర్హులు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవలు చేయు భాగ్యమును కల్పించినందుకు సేవకులు, పనులు చేయువారు, వాలంటీర్లు, నిర్వాహకులు కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞులుగా ఉండవలెను. గతం కన్న అధికముగా సేవలు చేయు భాగ్యము లభించవలెనని దుఆలు కూడ చేస్తుండవలెను. ఈ బాలలు, యువతి, యువకులు, వృద్ధులు, మహిళలు, పురుషులు చేసిన సేవలను చూసి సభకు వచ్చిన అతిథులు ప్రభావితులై ఆశ్చర్యమును కూడ వ్యక్త పర్చినారు. పలువురి అతిథుల అభిప్రాయాలను నేను మీముందు ప్రస్తావించెదను.

సభా కార్యక్రమాలు, సేవలు చేయువారు కూడ మౌనంగా ప్రచారం చేయుదురు. మనము లెట్రిచర్స్ పంచిపెట్టుట లేదా ఇతర సాధనాల ద్వారా చేసిన ప్రచారం కన్న అనేక రేట్లు ఎక్కువగా మౌన ప్రచారం ప్రభావం చూపుతుంది.

బేనిన్ రక్షణ మంత్రి వర్యులు కూడ సభలో పాల్గొన్నారు. వారిట్లనిరి: నేను ఈ సభలో పాల్గొనడం వలన శాంతి, ప్రేమ దూతలను కలిసే అవకాశము పొందినాను. చిరునవ్వు చిందిస్తు ఇతరులతో కలగొలుపు తనంతో ముచ్చటిస్తు కనిపించే బాలలు, ఇతరుల బాష తెలియకున్న స్వాగతం పలకడం, అతిథులకు వారి బాషలోనే ఏదో ఒక విధముగా నచ్చజెప్పుటకు ప్రయత్నించడంను చూస్తుంటే నిజమైన సోదర భావమునకు ఈ మహా సభ ఒక గొప్ప ప్రతీక అని తెలుస్తుంది. నిజమైన మనశ్శాంతికి నిలయము ఈ సభేనని నీను కీర్తిస్తున్నను. ఈ సభలో పాల్గొను వృద్ధులు, యువతి, యువకులు మొదలు ప్రతి ఒక్కరు ఇతరుల విశ్రాంతికి ప్రాధాన్యత నిచ్చువారే. మరల వారిట్లనిరి. మీ సభ నాకు ఒక విద్యాసంస్థను తలపించినది. ఇక్కడి నుండి ఎన్నో విషయాలను నేర్చుకున్నాను. ఇంత పెద్ద సభలో ఎక్కడ కూడ తోపులాట జరుగడంను నేను చూడలేదు. కార్యక్రమాలన్ని క్రమంగా, పద్ధతిగా కోనసాగుచుండెను. అతిథుల అవసరాలను తీర్చుటలో చిన్నలు, పెద్దలు నిమగ్నమవడంను చూసి నేను ఆశ్చర్యమునకు గురి అయినాను. ఏ వస్తువునైన అడిగినచో, అది లేని యెడల కొనుగోలు చేసి వారి అవసరం తీర్చుటకు ఇచ్చుచున్నారు. వీటి అన్నింటి కన్న నన్ను ఎక్కువగా ఆశ్చర్యమునకు గురి చేసిన అంశం మీ ఏర్పాట్లు. రక్షణ పరంగా తీసుకున్న చర్యలు చాలా అద్భుతం. ఏదేని నిపుణుల బృందం ఈ ఏర్పాట్లను చేసి ఉండవచ్చునని నేను ముందుగా భావించాను. వాస్తవానికి పోలీస్, ఆర్మి వంటి వారు నాకు ఎక్కడ కూడ కనిపించలేదు. అందువలనే ఈ ఏర్పాట్ల వెనుక గల రహస్యమును తెలుసుకొనుటకు ప్రయత్నించగా ఖిలాఫత్ వ్యవస్థను విశ్వసించి అనుసరించుట వలనే ఇంత అద్భుతంగా ఏర్పాట్లు చేయగలిగారని నేను తెలుసుకొన్నాను. అన్ని త్యాగాలకు సిద్ధమైన జాతి మీదని గ్రహించాను. ఇలాంటి ప్రభావంలు ఇతరులు పొందుతురు.

బేనిన్ నుండి మరొక పత్రికాకారుడు పాల్గొనెను. వారిట్లు తెల్పిరి: ఈ సభ కొరకు చేసిన ఇంత గొప్ప ఏర్పాట్లను ఏవరికైన తెల్పినచో వారు ఈ ఏర్పాట్లను తమ కన్నులతో చూడనిదే వాస్తవమని నమ్మరు. మీ సభలో పాల్గొన్నందున నాకు ఒక ఆశా కిరణం లభించినది. నేడు ప్రపంచంలో నలు వైపులా తమ ప్రయోజనాల కోసం అశాంతిని రగిలించుచున్నారు. కాని మీ సభలో మాత్రం తమ గురించి ఆలోచించుకో కుండా యువతి, యువకులు, బాల బాలికలు అందరు ఇతరుల కొరకు సేవచేయుటకు పడుతున్న పోటిని చూసి వీరే నిస్వార్ధవంతమైన ఒక నూతన ప్రపంచానికి పునాదులు వేస్తారనే నమ్మకం కల్గుతుంది. అంతేగాకుండా ఆ ప్రపంచపు లక్ష్యము కేవలం మానవ సేవయే అయి ఉండును. ఈ స్ఫూర్తిని నింపిన బోధనల వలనే నేడు ఇస్లాం, అహ్మదియ్యత్ ఒక నూతన దర్పణం వలె ప్రకాశించుచున్నది. అందమైన ఇస్లాం చిత్రమును ఈ దర్పణమే ప్రపంచానికి చూపును. నేనొక పత్రికా కారుడిగా ప్రపంచ దేశాలలోని అనేక ప్రాంతాలలో ప్రర్యటించాను. సౌది అరబ్‌లో హజ్ మరియు ఇరాన్‌లో ఏర్పాటు చేసిన ప్రపంచ సదుస్సులలో కూడ పాల్గొన్నాను. యు, ఎన్, ఓ వంటి అంతర్జాతియ్య స్థాయిలో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లలో పాల్గొన్నాను. కాని ఇంత అద్భుతమైన ఏర్పాట్లను నేను ఎక్కడ చూడలేదు. ఇందుకు కారణం నవయువకులు, వృద్ధులు, బాలబాలికల నిస్వార్థం, ప్రేమ గుణం, మానవత్వంను గౌరవించుట, అనుక్షణం సేవకై పరితపించు వంటి లక్షణాలు ఉండడం. వీరికి వీరి ఖలీఫా గారి నుండి మార్గదర్శనం ఎల్లవేళల అందుతుంది. వారు మరల ఇట్లనిరి: వాస్తవానికి నేను నా మనోభావాలను మీ ముందు వెళ్ళడించలేక పోవుచున్నాను. వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు చిరునవ్వుతో, దరహాసంతో అతిథులకు సేవలు చేయడం వంటివి నా మానవత్వంను కదిలించాయి. ప్రతి ఒక్కరు ఒకే స్ఫూర్తితో రాత్రింభవళు ౣ శ్రమించి అతిథులకు విశ్రాంతి కల్పించు ఏర్పాట్లు చేస్తున్నందున అతుథులలో ధనికులెవరో, పేదవారెవరో గుర్తించడంలో నేను విఫలమైనాను. ఎం,టి,ఏ ఏర్పాట్లను చూసి నేను చాలా ఆశ్చర్యమునకు గురైనాను. నేను బెనిన్ జాతీయ టి, వి చానల్‌లో డైరెక్టర్‌గా సేవలందించాను ప్రత్యక్ష ప్రసారాల కోసం ఇంత ఉత్తమమైన ఏర్పాట్లను నేను ఎక్కడ చూడలేదు. మీ ఎం,టి, ఏ చానల్‌లో ప్రత్యక్ష ప్రసారాలకు కూడ అనేక రకాల భాషలలో అనువాదములు జరుగుచున్నవి. ఇన్ని అనువాదములు యు,ఎన్, ఓ నుండి ప్రసారమయ్యే ప్రత్యక్ష కార్యక్రమాలకు కూడ జరుగవు. ఈ విధమైన ఏర్పాట్ల వలన, ఇన్ని భాషలలో చేయబడుచున్న ప్రత్యక్ష అనువాదముల వలన ఆయా ప్రజలు తమ దేశములోనే, తమ భాషలోనే ఈ సభలు నిర్వహించబడు చున్నాయని భావించును. విశ్వాసమునకు ఇతర సర్వాంశములపై ప్రాధాన్యత నివ్వవలెననే విషయమును నేను అహ్మదియ్యా జమాఅత్‌లో నేర్చుకున్నాను. సత్యమేవ జయతే. శక్తిమంతుడు సదా శక్తి కల్గి యుండును గాకా! ఎవరైన ఆచరించదలచినచో నేడు కూడ మాదవున్ని చేరుకొనే మార్గం ఉన్నదని నేను ఈ సభలో పాల్గొనందున గ్రహించి తెలుపుచున్నాను.

కొంగోకన్షాసాలోని ఒక రాష్ట్ర అటార్నీ జర్నల్ కూడ సభలో పాల్గొనిరి. వారిట్లనిరి: నేను గత 25 సంవత్సరాలుగా నాయమూర్తిగా పని చేయుచున్నాను. నేను సభ కార్యక్రమాలను చాలా సూక్ష్మ దృష్ఠితో పరిశీలించాను. ఐక్యమత్యం, సోధర భావం లేనిచో కేవలం ధనముతో మనమేమి చేయలేమని ఈ సందర్భముగా నేను గ్రహించాను. అందరు ఒకే శరీర భాగాలమని భావించుకొని ముందడుగు వేసినచో సర్వము సాధ్యమే. ఈ సభలో సేవలు చేయువారందరు ఒకే శరీరపు అవయవాలుగా మారినందునే అసాధ్యమును కూడ సుసాధ్యముగా చేసి చూపిరి. అరణ్యం వలే గోచరించు ప్రాంతమును ఆవాస యోగ్యముగా తీర్చిదిద్దిరి. అహ్లాదకరమైన వాతవరణం, స్వచ్ఛమైన పరిసరాలు, పరిశుభ్రమైన మరుగుదోడ్లు, నివాసం కొరకు గుడారాలు, వివిద భాషలలో ప్రసారమగుచున్న రేడియో, టి,వి స్టేషన్లు, అనేక దేశాల నుండి వచ్చిన ధనికులు, పేదవారు, ఉన్నతమైన పదవి దారులు, రాజకీయ వేత్తలు, విద్యావంతులు, మేదావులు అందరు ఏకమై సమిష్ఠిగా తమ తమ బాధ్యతలను నిర్వహించారు. సుమారు 40 వేల మంది అతిథులకు వంటలు, వారిని తీసుకరావడం, తీసుకవెళ్ళడం, ఇతర సౌకర్యములు పూర్తి చేయుట సాధారమైన విషయం కాదు. ఈ బాధ్యతను సుమారు 6 వేల మంది ఎలాంటి అల్లరి, ఆందోళన, ఒత్తిడి, అలసటకు గురి కాకుండా సంతోషంతో నెరవేర్చడం చాలా అద్భుతం. ఈ సేవకులలో 3 సంవత్సరాల వయస్సు నుండి 80 సంవత్సరాల వయస్సు వారు పాల్గొనడం విశేషం. అనగా వీరిలో బాలబాలికలు, యువతి యువకులు, స్త్రీ పురుషులు, వృద్ధులు పాల్గొనిరి. వీరు ఇతరులకు సేవలందించడంలోనే ఆనందమును పొందుచుండిరి. నేను అన్ని చోట్ల ప్రేమా, ఆప్యాయత, అనురాగాలనే

తిలకించినాను. మరల ఇట్లనిరి: అహ్మదియ్యా జమాఅత్ ఎంతో ప్రభావవంతముగా పని చేయుచున్నది. ఇది ఏనాడు విఫలం చెందదని నేను భావించుచున్నాను. ఇన్షా అల్లాహ్. మరల ఇట్లనిరి: మీరు కూడ ఈ జమాఅత్‌ను చాలా సమీపం నుండి చూడగలరని, తద్వారా మీరు కూడ ఈ జమాఅత్ ఘనతను అర్థం చేసుకోగలరని సభా పూర్వకంగా నేను మీ అందరిని కోరుచున్నాను. సభలో ప్రవేశించిన మొదటి అరగంట వరకు నన్ను నేను ఒంటరిగానే భావించుకున్నాను. ఆ తరువాత ప్రజలు మా మధ్య ఎన్నో సంవత్సరాల పరిచయం ఉన్నట్లుగా తమంతటే తామే వచ్చి నన్ను పలకరించడం ప్రారంభించిరి.

ఈ విధానము కూడ సభకు మిక్కిలి సౌందర్యమును చేకూర్చును. సేవలు చేయువారే గాకా సభలో పాల్గొను వారందరు కూడ ఇతరులను ప్రభావితం చేయుదురు. ఈ సభ వలన, సేవకుల వలన ఒక మౌన ప్రచారం జరుగుతుంది. సేవకులు తమ సేవలతో ఇస్లాం సందేశమును అందించుచు, ముస్లిమేతరులపై, అహ్మదీయేతరులపై ప్రభావం చూపుతు, అల్లాహ్ తాలా శుభములకు వారసులగుచున్నందున సేవకులందరు, సభలో పాల్గొను వారందరు కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞులుగా నిలువలెను.

నైజీరియా అధ్యక్షులు ధార్మిక విషయముల ప్రత్యేక సలహాదారులు కూడ ఈ సంవత్సరము సభలో పాల్గొనిరి. వారిట్లనిరి: సుమారుగా నేను సంవత్సరమంతయు వివిధ దేశాలలో ఏర్పాటు చేసే ధార్మిక సభలలో పాల్గొంటు ఉంటాను. కాని నేనెప్పుడు ఇలాంటి ఆధ్యాత్మిక సమ్మేళన దృశ్యంను చూడలేదు. సభలో పాల్గొనినందున ఆకాశం నుండి ఒక కాంతి నేలపైకి దిగుచున్న భావన నాకు కల్గినది. బైఅత్ సన్నివేశాన్ని తిలకించగా నేను బైఅతే రిజ్వాన్‌లో పాల్గొన్ననన్న భావన నాకు కల్గినది.

జపాన్ నుండి ప్రఖ్యాత స్కాలర్, వ్యవసాయ శాఖ అధ్యక్షులైన ఒక మిత్రులు ఇయోమా యూసూఫ్ గారు పాల్గొని ఇట్లనిరి: అహ్మదీ నవయువకుల, బాలల సేవా స్ఫూర్తి అభినందించదగినది. ఉచితముగా ఇలాంటి సేవలు చేయు నవయువకులు నేడు ప్రపంచములోని ఏ జాతిలోనైన అరుదుగానే కనిపించెదరు. ఈ దృశ్యము కేవలం జల్సా సాలానలో మాత్రమే కనిపిస్తున్నది. ఒక చోట నవయువకులు పరుగులు తీయుచు భోజనము వడ్డించుటకు కలత చెందుచున్నారు. మరొక చోట అతిథులను తీసుకరావడానికి వాహనములను ఏర్పాటు చేయుచున్నారు. బాలలు నీరు త్రాగించుచుండగా, పెద్దలు వివిద కార్యక్రమాలలో నిమగ్నమైయున్నారు. ప్రత్యేకముగా బాలల ఉత్సాహం పాల్గొనడంను చూసినచో అహ్మదియ్యత్ వర్తమానము, భవిష్యత్తు రెండును ఉజ్వలముగా యున్నామని అర్థమవుతుంది. ఇన్షా అల్లాహ్ ఉజ్వలంగానే యున్నది.

యుగాండా వైస్ ప్రెసిడెంట్ ఎడ్వర్ట్ సికాందీ గారు వచ్చిరి. వారిట్లనిరి. నన్ను సభా ప్రాంగణములో పర్యవేక్షింపజేస్తు వీరందరు స్వచ్ఛంద సేవకులను తెల్పినప్పుడు నేను ఎంతో ఆశ్చర్యమునకు గురి అయినాను. ఇతరులు ఉచితంగా సేవలు అందిచుచున్న సెక్యూరిటి వారు మాత్రం డబ్బులు తీసుకొని డ్యూటి చేస్తున్నారు కదా అని అడిగినప్పుడు, ఇక్కడ సేవలు అందించువారందరు ఉచితంగానే సేవలు చేయుచున్నారని నాకు తెల్పినప్పుడు నేను ఎంతో ప్రభావితుడినైనాను. మరల ఇట్లనిరి, నేను నా జీవితంలో ఏనాడు కూడ ఇంత భారి స్థాయిలో శాంతియుతంగా కొనసాగు ముస్లింల సభను చూడలేదు. ప్రజలను హతమార్చుతారు, ఇతరులను భాదించుతారని నేను ముస్లింలను గూర్చి వినియుంటిని, కాని ఇక్కడ అందరు శాంతి యుతముగానే ఉండుటను నేను చూస్తున్నాను. యుంగాండాలో కూడ ముస్లింలు పరస్పరం జగడమాడుకుంటారు. కొన్ని సందర్భాలలో ప్రభుత్వం జోక్యము చేసుకొవలసి వస్తుంది. కాని ఇస్లాం బోధనలు శాంతి భద్రతలతో కూడినవని, స్వచ్ఛమైన ముస్లింలు ఎవరనే విషయంను కూడ నేడు నాకు తెలసినది.

రష్యా నుండి ఒక మహిళ అతిథి డాక్టర్ సిరింకో గారు కూడ సభలో పాల్గొనిరి, వీరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓరంటల్‌లో వీరు ఆచార్యురాలు. జమాఅత్ సభలో పాల్గొనడం ఇదే మొదటిసారి. ఈ అనుభూతిని ఎన్నడు మరచిపోను. ఇందుకు కారణం సభ ఏర్పాట్లన్నియు ఉత్తమముగ ఉండుటయే గాకా, సభ పరిసరాలన్నియు ఆధ్యాత్మికతతో నిండియున్నవి. జమాఅత్ అహ్మదియ్య ప్రతి ఒక్కరికి ప్రేమానురాగాలతో, ఉత్తమమైన ఆతిథ్యం ద్వార ఇస్లాం యొక్క వాస్తవ రూపాన్ని ప్రపంచమునకు చూపుతుంది.

ఐస్ లాండ్ నుండి కూడ ఒక అతిథి సభలో పాల్గొనేను. వారిట్లనిరి: ఈ జల్సాలో పాల్గొనడం వాస్తవంగా నా జీవితంలో మరువలేని ఒక అద్భుత ఘటన. 40 వేల మందిని ఒకే చోట ప్రోగు చేయుటను చూసి నా విశ్వాసం మరల పునర్జీవితంను పొందినది. ప్రపంచ నలు మూలల నుండి వచ్చిన అహ్మదీయులు శాంతి, సామరస్యాలతో కలసి మెలసి యుండుటను చూసినేను ఎంతో ప్రభావితుడినైనాను. మీ అతిథి మర్యాదలకు నేను కృతజ్ఞుడిని. ఇకపై ఇస్లాం వాస్తవ బోధనలైన శాంతి, ప్రేమను ప్రపంచంలో వ్యాపింప జేయుటకు నేను కూడ ప్రయత్నించెదను.

మన పరిసరాలను చూసి ఇతరులు కూడ చాలా ప్రభావితులవుతుంటారు.

సభలో పాల్గొను వారి నుండి కొన్ని సందర్భాలలో ఊహించని సంఘటణలు చోటు చేసుకుంటాయి, వాటి వలన ఇతరులపై చాలా చెడు ప్రభావం పడుతుంది. అల్లాహ్ తాలా తన కృపతో మన లోపాలను కప్పిపుచ్చి అలాంటి సంఘటణలు చోటుచేసు కోకుండా చూసినాడు. ఈ సంవత్సరము కూడ కొన్ని జరుగకూడని సంఘటణలు జరిగాయి. కొందరు ఏకంగా తగువులాడుకున్నారు. ఇలాంటి వారి చర్యల వలన జమాఅత్‌కు తలవంపులు వస్తాయని, అంతేగాకా ఇతర ప్రాంతాల నుండి వచ్చె వారికి తప్పుడు సంకేతాలు ఇచ్చి వారిని ఇస్లాం నుండి దూరం చేసినట్లు అవుతుందని తద్వారా వారు జమాఅత్‌ను కూడ చెడు ప్రభావం చూపించే సంస్థలలో చేర్చుదురనే విషయాన్ని వారు గ్రహించాలి. కావున అహ్మదియులందరు సభలలో ప్రత్యేకించి మరియు ఇతర రోజులలో సాధారణంగా ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి.

యూనాని బృంధంతో ఒకరు ఇట్లనిరి: సభ ఏర్పాట్లన్నియు చాలా సవ్యంగా జరిగినవి. సేవకులందరు ప్రణాళిక బద్ధముగా తమ తమ విధులను నిర్వహించారు. అనేక దేశాల నుండి వచ్చిన అతిథులను కలిసినప్పుడు ఎన్ని దేశాల నుండి అతిథులు వచ్చారో తెలుసుకొనుటకు నేను ఒక చిట్ట సిద్ధము చేసాను. నా చిట్టలో 30 దేశాల నుండి అతిథులు వచ్చారని గ్రహించి నేను ఆశ్చర్యమునకు గురి అయినాను. మరల ఇట్లనిరి: సభ మూడవ రోజు ఏర్పాటు చేసిన బైఅత్ వేడుకను చూడగా నాలో ఆధ్యాత్మికత మొల్కొంది. నేను అధికుల ముఖంలో తేజస్సును చూసాను. ఆ తేజస్సు ఆధ్యాత్మికతతో వెలుగొందు చున్నది.

మఖ్దూనియా నుండి కూడ ఒకరు మహిళ అతిథి సభలో పాల్గొనిరి: మఖ్దూనియా మరియు కరోషియా నుండి చాలా పెద్ద బృంధం వచ్చినది. ఆ బృంధంలో గల ఒక మహిళ అభిప్రాయాలను కూడ మీ ముందు ప్రస్తావించెదను. సభ ఏర్పాట్లన్నియు నన్ను చాలా ఆశ్చర్యచెకితురాలిని చేసినవి. అతిథులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయబడినవి. అతిథులకు సేవలు చేస్తున్న పిన్న వయస్సులో గల బాలలను చూసినప్పుడు నా ఆశ్చర్యానికి అవదులు లేకుండ పోయినవి.

ఘోయిటా మాలాకు చెందిన ఒక పార్లమెంట్ సభ్యులు ఖియో సిలీజ్ గారు ఇట్లనిరి: అతిథుల సపర్యాలు అసూయ చెందినట్లుండెను. అదే విధముగా బాలలకు సేవలు అప్పగించి వారిని భవిష్యత్తు కొరకు సిద్ధము చేయడం, వారి బాధ్యతలను వారు నెరవేర్చునట్లు తీర్చిదిద్దడం చాలా మంచి నడవడిక.

సాధారణముగా సభలో పాల్గొన్న ప్రతి అహ్మదీయుని విశ్వాసం, ఆచరణ పటిష్టమవుతుంది. సభలో ప్రతి ఒక్కరు తమను తమ సంస్కరించుకొంటారు. ఈ రోజులలో అధికులు తమను తాము సంస్కరించుకొనుటకే అధిక ప్రాధాన్యత నిచ్చెదరు. అప్పుడు సభ కార్యక్రమాలు కూడ ఇతరులను ప్రభావితం చేయును. సభ కేవలం సంస్కరణకే పరిమితం కాకుండా ఈ వార్షిక బహిరంగ సభలు ఎంతో విశాలతను సంతరించుకొని అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం ప్రచారమునకు నూతన మార్గాలను తెరుచుచున్నవి.

వాస్తవానికి ఈ సభల ముఖ్యోద్దేశము జమాఅత్ సభ్యుల సంస్కరణయే అయినను ఇతరులు కూడ ఈ సభలలో పాల్గొనుట వలన ప్రచారమునకు నూతన మార్గములు తెరుచుకుంటున్నాయి. ఇస్లాం సుందరమైన బోధనలను గూర్చి కనీస అవగాహన కూడ మాకు లేదని, మీడియా మరియు ఇతర సంస్థల వారు లేదా ఇతర ముస్లింలు తప్పుడు రూపంలో ఇస్లాంను చూపించడం వలన మా మేదస్సులో ఆ విషయాలే నిలిచిపోయాయని, కాని నేడు ఇచట ఇస్లాం బోధనలకు అనుగుణంగా ఆచరణనను చూసి ఇస్లాం వాస్తవమైన బోధనలు కేవలం జమాఅత్ అహ్మదియ్య వద్దనే గలవని మా ప్రాంతంలో, మా పరిసరాలలో, మా గృహాలలో నివసించే వారికి సగర్వంగా తెలుపుదుమని అతిథులలో అనేకులు సభా ముఖంగా వారి అభిప్రాయాలను వ్యక్త పర్చినారు.

ఈ సందర్భముగా నేను మరికొన్ని ఉదాహరణలను మీ ముందు

ప్రవేశపెట్టెదను. ఘోయిటే మాలాకు చెదిన ఒక పార్లమెంట్ సభ్యురాలు అలియానా సభలో పాల్గొనిరి. వారిట్లనిరి. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ యొక్క వార్షిక సభలో పాల్గొనడం ఇదియే మొదటి సారి. మరువలేని అనుభూతి నిచ్చినది. ఈ సభ ద్వార ఇస్లాం వాస్తవ బోధనలను గూర్చిన అవగాహన కూడ నాకు కల్గినది. జమాఅత్ వ్యవస్థ నన్ను చాలా ప్రభావితురాలిని చేసినది. అదే విధముగా తృప్తినిచ్చు అతిథ్యం, ప్రేమానురాగాలతో పరిసరాలు పులకరించాయి. ప్రత్యేకించి వివిధ ప్రాంతాలకు, వివిధ జాతులకు, భిన్నమైన అభిప్రాయాలు, అభిరుచులు గలవారందరు సోధర భావంతో , ఆత్మీయతతో కలసి మెలసి ఉండడం చాలా ఉధారత స్వభావంను వ్యక్తపర్చడమే గాకుండ, పరస్పర గౌరవము, అనుసంధానమునకు ప్రతీగా నిలిచినది. ఈ సభలో పాల్గొనడం నా జీవితంలో ఒక మరుపురాని అద్భుత ఘట్టం. ఇందుకై నేను సంతోషంను, ఆనంధమును వ్యక్తపర్చుచున్నాను. మరల ఇట్లనిరి: మరల కూడ నాకు ఇలాంటి శుభప్రధమైన సభలో పాల్గొను అవకాశం లభిస్తుందనే కోరికతో నేను ఇక్కడి అద్భుతమైన జ్ఞాపకాలతో మా దేశము ఘోయిటా మాలాకు వెళ్ళుచున్నాను.

మరో అహ్మదీయేతర మిత్రుడు పి, ఎచ్.డి, విద్యార్ధి జకరియ్యా గారు సభలో పాల్గొని ఇట్లనిరి: వార్షిక సభ చాలా ఘనంగా నిర్వహించబడిన విషయం మనందరికి తెలుసు. ఇస్లాం అందమైన బోధనలను వ్యాపింపజేయుటకు ఇదొక చక్కని మార్గం. అంతేగాకా ఆఫ్రీకా వంటి దేశాలలో మెడికల్ స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం, త్రాగు నీరు వంటి మౌళిక సదుపాయాలను కల్పించుచున్న నేపధ్యంలో అహ్మదియ్య జమాఅత్ ప్రపంచ దేశాలలోని ప్రజలందరికి సేవచేయుచున్నదనే విషయం కూడ ఈ సభల నిర్వాహన ద్వార బహిర్గత మవుచున్నది.

అదే విధముగా మరొక ముస్లిమేతర మిత్రుడు టోని వేయిటింగ్ గారు ఇట్ల తెల్పిరి: ఇంగ్లాండ్‌కు చెందిన ప్రజలు మీ జమాఅత్ ద్వారా చాలా విషయాలను ఉదా॥ సంఘమును గూర్చి, ఏవిధముగా ఐక్యమత్యంను పొందించాలి, శాంతి, సామరస్యాలను నెలకొల్పువారిగా యువతను ఏవిధముగా తీర్చిదిద్దాలి, సమాజ శ్రేయస్సు కొరకు యువతను ఏవిధముగా ప్రయోజకులుగా మార్చాలి వంటివాటిని నేర్చుకోవచ్చునని మీ జమాఅత్‌ను సమీక్షించిన తదుపరి నేను భావించగలిగాను. మీ జమాఅత్‌ను చూసిన తదుపరి ప్రపంచ జనులు ఎందుకు మీ జమాఅత్‌లో చేరుచున్నారనే విషయంలో ఏ మాత్రం సంశయం కలుగదు.

నూతన అహ్మదీయుల అభిప్రాయాలు కూడ గలవు, వారి శిక్షణకై తోడ్పడు విషయములు కూడ గలవు. ఘోయిటా మాలాకు చెందిన లూయిస్ అల్ ఫ్రోరోడో గారు ఇట్లు తెల్పిరి: ఇస్లాం వాస్తవ బోధనలను ఆచరింప జేస్తు ప్రపంచానికి చాటిచెప్పె జమాఅత్‌లో నేను ఒక సభ్యుడినినే విషయము నన్ను గర్వించుకునేలా చేస్తుంది. జమాఅత్ యొక్క వార్షిక బహిరంగ సభలు, ఇందులో పాల్గొను వివిద దేశస్తులు, వివిద జాతుల వారు, ఎలాంటి భేదభావాలు , తారతమ్యాలు లేకుండా ప్రేమతో, ఆప్యాయతతో కలసి మెలసి యుండుటను అందుకు ఒక గొప్ప ఉదాహరణగా చెప్పుకోవచ్చును. అంతేగాకా జమాఅత్ నినాదము "అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు" నకు ఆచారణత్మక నిదర్శనంగా జమాఅత్ వార్షిక సభలను పేర్కొనవచ్చును.

మరల బెల్జియంకు చెందిన ఒక మహిళ ఫాతిమా దయాలూ గారు తమ ఇరువురు పిల్లలతో సభలో పాల్గొన్నారు. వారు పిల్లలతో కలసి బైఅత్ కూడ చేసిరి. వారిట్లనిరి. నా భర్త ద్వారా నాకు జమాఅత్ సందేశము అందినది. కాని నేను జమాఅత్‌ను గూర్చి ఒక సందేహములో యుంటిని. అహ్మదియ్యులు కూడ ఇతరుల వర్గీయుల వలే ఒక వర్గీయులని కొందరు తెలుపగా, మరికొందరు వారు ముస్లింలే కారని తెల్పిరి. అందుకే వాస్తవమును తెలుసుకొనుటకు సభలో పాల్గొనాలని నిర్ణయించుకున్నాను. అహ్మదీయులు మంచి నాగరికులు, అందరి కన్న ఉత్తములని సభలో పాల్గొన్న పిదప నాకు తెలిసినది. ఆ తరువాత నా ఉపన్యాసముల గూర్చి వారిట్లనిరి: వారి ప్రసంగాలలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, హదీస్‌ల ప్రస్తావనయే గలదు. శాంతి, భద్రత, సత్యము, ఉత్సాహము, ఆప్యాయత మొ॥ వాటిని గూర్చియే ప్రస్తావించబడినవి. అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో తనను చేరుకొను మార్గమును మాకు చూపినందుకు దేవునికి కృతజ్ఞతలు. ఎందరో సేవకులు రాత్రింభవళ్ళు శ్రమించి మాకు విశ్రాంతి కల్పించి, మమ్ము గౌరవించినందుకు కూడ వారందరికి కృతజ్ఞతలను తెల్పుచున్నాను.

నేను ఇంతకు ముందు తెల్పినట్లు జపాన్ నుండి వచ్చిన ఒక ప్రొఫెసర్ గారు ఇట్లనిరి: ఈ సభలో 80 ప్రాంతాలనుండి 30 వేలకు పైగా సభ్యులు పాల్గొనిరి. సభ ప్రారంభము రోజు వాతవరణం, మరియు అచట ప్రతిష్ఠించిన జండాలు యు, ఎన్, ఓను తలపించసాగాయి. కాని ఖలీఫా గారి సభ ముగింపు ప్రసంగముతో నా ఆలోచనలే పూర్తిగా మారిపోయినవి. ఎందుకనగా యు, ఎన్, ఓ లో కేవలం అన్ని దేవాల నుండి వారి వారి రాయబారులే పాల్గొంటారు, అవి తప్పు అయినను, ఒప్పు అయినను తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తారు, కాని ఖలీఫా గారు ప్రపంచ నేతలందరికి సమన్యాయమును గూర్చి సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ విషయమే యు,ఎన్, ఓ కన్న వార్షిక సభ ఖ్యాతి ఘనత గలదని నిరూపించినది.

గత సంవత్సరము కన్న అధిక స్థాయిలో ఈ సంవత్సరము సభను మీడియా ఎక్కువగా కవరేజ్ చేసినది. ఇది కూడ అల్లాహ్ అనుగ్రహమే. మన జాతీయ్య ప్రెస్& మీడియా కార్యాలయపు నివేదిక ప్రకారం ఈ కవరేజ్ పరంపర జల్సా ప్రారంభించక ముందు నుండే కొనసాగినది. బి,బి,సి రేడియో4, ది ఆకానోమిస్ట్, ది గార్డియన్, ది ఇండిపెండెంట్, చానల్4, డైలి టెలిగ్రాఫ్, డైలి ఎక్స్‌ప్రెస్, డైలి మేల్, ప్రపంచములో అత్యధికంగా చదువ గలిగే పత్రిక డైలి మేల్, ది సన్, యూకేలో అత్యధికంగా చదువే పత్రిక ఇది. రేడియో ఎల్, బీ, సీ, లండన్ లైవ్ టీ.వి. సికాయ్ న్యూజ్, చానల్ 5, సికాయి టీ.వి. బిల్ ఫాస్ట్ టెలిగ్రాఫ్, నాటంగమ్ పోస్ట్ వంటివి మొ॥నవి. వీటి అన్నింటిలో జల్సాకార్యక్రమాల గురించి ప్రసారం చేయబడినవి, వార్తలు వ్రాయబడినవి. అంతేగాకా బి,బి,సి ప్రాంతీయ స్టేషన్లలో కూడ సభలను గూర్చిన వార్తలను ప్రసారం చేయబడినవి. ఈ విధముగా ఆన్ లైన్ ద్వార మరియు ప్రింట్ మీడియా ద్వార పాఠకుల సంఖ్య వారి అంచన ప్రకారం 41 మిలియన్లు గలరు. రేడియో ద్వారా ఆలకించిన వారి సంఖ్య 2.48 మిలియన్లుగా అంచన వేయడమైనది. సుమారు రెండున్నర మిలియన్లు అని అర్ధం. టీ.వి ద్వారా కార్యక్రమాలను వీక్షించిన వారి సంఖ్య కూడ ఒక మిలియన్ ఉంటుంది. సామాజిక మాధ్యమాల ద్వార కూడ 91 మిలియన్ల మంది ప్రజల వరకు వార్తలు చేరినాయి. ఈ విధముగా అన్నింటిని కలిపినచో 135 మిలియన్ల ప్రజల వరకు వార్తలు చేరినట్లు అంచన వేయడం జరిగినది. కాని వారు నివేదికను సమర్పిస్తు జాగ్రత పడుచు, ఒకవేళ అందరు అన్నిరకాల వార్తలను చదవకున్నను, కేవలం అందులో 20 శాతం మందే చదివినట్లు భావించినను సుమారు 18 మిలియన్ల ప్రజల వరకు జమాఅత్ శాంతి, సామరస్యములతో కూడిన సందేశము చేరినదని ఖచ్చితముగా తెలుపవచ్చునని వారు వివరణను ఇచ్చిరి.

ఒకవేళ ఈ పద్ధతిని, ఈ విధానమునే అనుసరించినచో ఈ సంవత్సరము కన్న గత సంవత్సరము చాలా తక్కువ స్థాయిలో సందేశం

## దురాలోచనల నుండి దూరముండుటకు దుఆ

అమర్ బిన్ సయాద్ (రజి.) ఇట్లు తెలిపిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రించే సమయమున మాకు కొన్ని దుఆలు నేర్పించేవారు. వీటిలో శైతాన్ దుశ్శంకుములు అనగా దురాలోచనల నుండి దూరముండుటకు కూడ దుఆ యుండెను.

رَّبِّ أَعُوذُ بِكَ مِنْ هَمَزَاتِ الشَّيَاطِينِ ۔ وَأَعُوذُ بِكَ رَبِّ أَن يَحْضُرُونِ

నీవు ఇట్లనుము. ఓ నా పోషకుడా! శైతానుల దుశ్శంకముల నుండి శరణమాశించెదను. ఓ నా పోషకుడా! వారు నా దరిదాపులలో కూడ రాకూడదని నేన నీతో శరణమడుగుదును. (అల్ ముమినూన్:98,99)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర.
మరియు కుటుంబీకులు: హైద్రాబాదాద్

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

చేరవేయడం జరిగినది. కాని మనము 20 శాతంను లెక్కించుకున్న కూడ గత సంవత్సరము కన్న ఈ సంవత్సరము 6 మిలియన్ల అధిక ప్రజలకు జమాఅత్ సందేశం చేరవేయడం జరిగినది. కాని నా అంచన ప్రకారం 100 మిలియన్లకు పై జనుల వరకు జమాఅత్ సందేశం చేరినది. గత సంవత్సరము ఈ విధముగా లెక్కించలేదు. ఈ ప్రసారాల విషయంలో మన ప్రెస్& మీడియా కూడ చాలా ఆశ్చర్యమును వ్యక్త పర్చినది. దీనిని కేవలం అల్లాహ్ తాలా ప్రత్యేక అనుగ్రహముగానే వారిని మన వైపు శ్రద్ధ కల్గునట్లు చేసినదని మనము ఈ సందర్భముగా చెప్పుకోవచ్చును. యు,కే కు చెందిన ప్రచార విభాగపు మీడియ బృంధం ప్రకారం దక్షిణ లండన్ పత్రికలో 3 శీర్షికలు ప్రచురించ బడినాయి. ఈ పత్రికను ఆన్ లైన్‌లో చదువేవారి సంఖ్య సుమారు లక్షన్నర ఉంటుంది. స్కాట్ ల్యాండ్‌లోని హేరాల్డ్ సంచికలోజల్సాను గూర్చిన ఒక శీర్షికను ప్రచురించడం జరిగినది. ఆ సంచిక పాఠకులు కూడ సుమారుగా లక్ష డెబ్బైఐదు వేలు ఉంటుందని తెలుపడం జరిగినది. అదే విధముగా బెల్జియపు రెండు జాతీయ్య పత్రికలు కూడ జల్సాను గూర్చిన ఒక శీర్షికను ప్రచురించినవి. గ్యానా నుండి కూడ ఒక మీడియ ప్రతినిధురాలు కెమరాతో సభలో పాల్గొనిరి. అచట టీ, వి జి లో గురువారం నుండి ఆదివారం వరకు సాయంత్రం వార్తలలో జల్సాకు సంభందించిన వార్తలను ప్రసారం చేయడమైనది. అదే విధముగా గ్యానాలో ప్రముఖ వార్త పత్రిక గ్యానా టైమ్స్‌లో కూడ కొన్ని శీర్షికలను ప్రచురించడం జరిగినది. ఒక అంచన ప్రకారం ఈ టీ,వి ని తిలకించువారి సంఖ్య రెండు లక్షలకు పైగా ఉండగా, వార్త పత్రిక పాఠకుల సంఖ్య మూడు లక్షలకు పైగా గలదు.

వార్త పత్రికలలో ప్రచురించబడిన ఈ శీర్షికల వలన ప్రయోజనాలు, అప్రయోజనాలు రెండు బహిర్గతమైనాయి. ప్రజలు ఆయా శీర్షికలపై వారి వారి అభిప్రాయాలను వ్యక్త పర్చిరి. వారి అభిప్రాయాలలో కొన్ని ఇలా గలవు. జమాఅత్ అహ్మదియ్య ఇతర ముస్లిం వర్గముల కన్న శ్రేష్ఠమైన వర్గము, వీరు నిచ్ఛయముగా శాంతిని నెలకొల్పువారు, కాని ఇతరల ముస్లింలు వీరిని ద్వేషించెదరు.

మరొక వ్యక్తి ఇలా తన అభిప్రాయంను వెల్లడించెను. అహ్మదియ్య జమాఅత్ శాంతిని కోరుకొను ఒక స్వచ్ఛమైన సంస్థ, ప్రపంచములో గల సున్ని ముస్లింలందరు వీరిపై దౌర్జన్యం చేస్తున్నారు. వీరిని మత భ్రష్టులని ప్రకటించుచున్నారు. అంతేగాక అహ్మదియ్య ముస్లిం జమాఅత్ వారు హిందువులకు చెందిన శ్రీ కృష్ణుడిని కూడ ఒక అవతార పురుషునిగా స్వీకరించెదరు. వీరు శాంతి ప్రియులు. వారి అభిప్రాయాలు ఇతర ముస్లింల ఆలోచనలకు భిన్నంగా ఉండును. అందువలనే ప్రపంచంలో వారిపై దౌర్జన్యం చేయుచున్నారు.

అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి చదువుచునప్పుడు చాలా మంచి జమాఅత్ అనే భావన కల్గినది, ఇస్లాం అనగా కేవలం ఉగ్రవాదంను ప్రేరిపించు ధర్మమని భావించు వారిని కూడ అహ్మదీయులు ప్రభావితుల్ని చేయాలని కోరుకుంటున్నామని మరికొందరు పత్రికలకు స్పంధనలు వ్రాసిరి.

మరొక వ్యక్తి ముస్లింలు ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఎప్పుడు పోరాడెదరని ప్రజలు ప్రశ్నిస్తున్నారని వ్రాసి, మరల అతను ఇట్లు వ్రాసెను. మీరు పత్రికలలో చదువుచున్నట్లు అహ్మదియ్య ముస్లింలు దుష్టులకు భిన్నంగా విశృత స్థాయిలో పోరాటం చేయుచున్నారు. అహ్మదీయులు చాలా కాలం నుండి ఉగ్రవాద చర్యలను ఖండిస్తునే వస్తుంది. అయిన కూడ ప్రజలు వారి వైపు శ్రద్ధ చూపడం లేదు. మీడియా చూపించే ఇతర వార్తలను చూసి ముస్లింలకు భిన్నంగా తీర్పులు ఇస్తున్నారు.

ఫ్రాన్స్‌లో ప్రచురించిన వార్తకు స్పంధిస్తు ఒకరు ఇలా వ్రాసిరి: ఫ్రాన్స్‌లో కూడ ఇలాంటి ఒక బహిరంగ సభను చేయుదురని నేను ఆశిస్తున్నాను. తద్వారా హింసా వాదులు ఇతరులపై తమ అభిప్రాయాలను ఆచరింపజేయకుండా మరుదురు.

ప్రజల స్పందనను చూసినచో చాలా కాలం నుండి ఇలాంటి మార్పుకు ఎదురు చుస్తున్నార నిపిస్తుంది. కాని వారి కోరిక నేడు నేరవేరినట్లుగా ఉంది. వాస్తవానికి అహ్మదియ్య ముస్లిం జమాఅత్ 100 సంవత్సరాలకు పైగా ఈ కార్యక్రమమునే నెరవేర్చు వస్తున్నది. కాని ప్రెస్& మీడియా మన కార్యక్రమాలను ప్రసారం చేయడం లేదు. ఎందుకనగా మన కార్యక్రమాలలో వారికి ఉల్లాసభరితమైన అంశాలు లభించవు. నేడు ప్రెస్ ప్రసారం చేయడం వలన వారు ఈ కార్యక్రమము మొదటిసారిగా జరిగినదని భావిస్తున్నారు.

ఎం,టి,ఏ మరియు ఇతర ఆఫ్రికన్ చానల్స్ ద్వారా ఆఫ్రికాలో ప్రసారాలు చేయబడినవి. యు. కే. వార్షిక సభా కార్యక్రమాలను మొదటిసారిగా ఎం,టి,ఏ ఇంటర్నేషనల్ ఆఫ్రికా ద్వార ప్రసారం చేయబడినవి. తూర్పు, పశ్చిమ ఆఫ్రిక నుండి వందల మంది సభ విజయోత్సవ శు భాకాంక్షలు కూడ తెల్పిరి.

ఎం,టి,ఏ ఆఫ్రికాయే గాకుండా ఈ క్రింది టీ,వి చానల్స్ కూడ సభా కార్యక్రమాలను ప్రసారం చేసాయి. ఘూనా జాతీయ్య టెలివిజన్, సైన్ ప్లైస్ టీ,వి ఘూనా. టీ,వి ఆఫ్రికా, సేరొలివన్ నేషల్ టీ,వి. ఎం,ఐ,టీ,వి నైజీరియా, బెనిన్‌లో కూడ ఒక నీజి చానల్ ఈ టెలిలో నా ప్రసంగమునంతయు ప్రసారం చేసాయి. కాంగు బ్రజ్‌వేల్ లో గల చిన్న ప్రాంతములో కూడ సభా కార్యక్రమాలను టీ,వి మరియు రేడియోలలో ప్రసారం చేసినారు. యుగేండా బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ వారు ముందుగా సభ కార్యక్రమాలను ప్రసారం చేయుటకు సముఖత చూపలేదు. కాని మూడవ రోజు ముగింపు ప్రసారాలను ప్రసారం చేసిరి. అందువలన యుంగొండాలోనే గాకా రవాండాలో కూడ ప్రసారాలను తిలకించడం జరిగినది.

మీడియా ప్రసారాల వలన, వార్షిక సభ వలన కొందరు బైఅత్ కూడ చేసిరి. కాంఘో బ్రజాయిల్ నుండి ఒక క్రైస్తవ సోధరుడు మిస్టర్ విల్లి గారికి మిషన్ హౌజ్‌లో యు,కే సభ కార్యక్రమాలను తిలకించుటకు ఆహ్వానించగా, వారు మూడు రోజులు క్రమంగా జల్సా కార్యక్రమాలను వీక్షించి, సభ అనంతరం నాకు ముసల్మానులు అంటేనే భయం వేసేది, కాని ఇక్కడికి వచ్చి చూసినచో కేవలం ప్రేమా ఆప్యాయతలను గూర్చియే బోధిస్తున్నారు. ప్రత్యేకంగా ఖలీఫా గారి ప్రసంగం నన్ను కదలించి వేసింది. ఇప్పుడు జమాఅత్ సత్యతకు నాకు మరో నిదర్శనం అవసరం లేదు, నేను బైఅత్ చేసి జమాఅత్‌లో చేరుతానని ప్రకటించడం జరిగినది.

మరో స్థానిక గ్రామ సర్పంచ్ గారి శ్రీమతి క్రైస్తవురాలు, వారికి చాలా కాలం నుండి ప్రచారం చేయుచున్నను బైఅత్ చేయుటకు నిరాకరించేవారు. కాని వారు ఈ సంవత్సరము జల్సా ప్రసారాలను వీక్షిస్తు, నా ప్రసంగం మొత్తం వినిన పిదప ఈ ప్రసంగము నన్ను జమాఅత్‌ను స్వీకరించుటకు కుదిపేసినది. ఇక్కడ పూర్తిగా సత్యమే కనిపిస్తుంది, జీవిన విధి విధానాలను నేర్పించడం జరుగుతుందని తెల్పి వారు కూడ బైఅత్ చేసిరి.

ఈ కొన్ని ఉదాహరణలను నేను మీ ముందు ప్రవేశపెట్టాను. మరెన్నో విశ్వాస భరిత వాక్యలు నా వద్ద గలవు, ఇంకా వస్తూనే ఉన్నాయి. అల్లాహ్ తాలా శుభముల పరిది రోజు రోజుకు విస్తృత మగుచున్నది, కావున అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపే మన పరిది కూడ విస్తృతము కావలెను. అప్పుడే మనము "ల అజీదన్నకుం" నకు వారసులమగుదుము. అల్లాహ్‌తాలాకు మనకు అధిక బహుమానములను ప్రసాదించును గాకా!.

సభలో పాల్గొన్న అహ్మదీయులే గాకుండ, ప్రపంచములో గల అహ్మదీయులందరు కూడ అల్లాహ్ తాలాకు ఎన్నో రేట్లు అధికంగా కృతజ్ఞతలు తెలుపుకోవలెను. ఇందుకు ఏకైక మార్గము అల్లాహ్ తాలా ఆదేశములను పాటించుటయే. అందరికి అల్లాహ్ తాలా ఇందుకై అనుగ్రహించుగాకా! (ఆమీన్)

నిర్వాహకులను గూర్చి కూడ తెలిపెదను. సమయం మించిపోవుచున్నందున వారి గూర్చి ఎక్కువగా మాట్లాడలేదు. కొన్ని చోట్ల నుండి కొన్ని లోపాల గూర్చి నాకు పిర్యాదులు అందినవి. స్కానింగ్ విభాగంలో, పార్కింగ్ విభాగంలో, సెక్యూరుటి విభాగంలో, మరి కొన్న ఇతర విభాగాలలో కొన్ని పొరపాట్లు జరిగినవి, కావున ఇక ముందు తగిన జాగ్రతలు తీసుకోవాలి. అందుకై నేటి నుండే ఈ విషయంలపై ప్రత్యేక శ్రద్దను చూపవలసి యున్నది. ప్రణాళిక ఏ విధముగా రూపొందించాలి, పొరపాట్లను ఏ విధముగా సరిదిద్దాలి, ఇకపై మరేలాంటి జాగ్రతలను తీసుకోవాలో నిర్ణయం తీసుకుంటు ఆ నివేదికను నాకు పంపించగలరు. అల్లాహ్ తాలా వీరిని కూడ అనుగ్రహించు గాకా! (ఆమీన్)

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

Vol.1. Thursday 22 SEP 2016 Issue No.29

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-


## వర్తమాన ఖలీఫ గారి ప్రసంగమును స్వయముగా ఆలకించండి. ఈ ఆజ్ఞను పాటించండి, కనీసం ఒక మారైన ప్రసంగమును వినండి, చూడండి.

సయ్యదిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మహుల్లాహు తాలా 1998,మే3న బెల్జియం దేశపు వార్షిక బహిరంగ సమావేశంలో తమ ప్రసంగములో ఇలా తెల్పిరి:మరోమారు ఆదేశించునది ఏమనగా స్వయంగా నా ప్రసంగమును ఆలకించండి. అల్లాహ్ తాలా ఎవరికైతే స్థోమతను కల్పించాడో వారు తప్పక డిష్ ఆంటిన ఏర్పటు చేసుకొనగలరు. మరియు ఏచోట నుండి ప్రసారమైనను స్వయముగా ఆ ప్రసంగమును వినండి. దాని వలన మీ హృదయంలో స్వచ్ఛమైన మార్పు ఏర్పడుతుంది. వాస్తవము ఏమనగా: చాలా మంది ధర్మపండితులు మనోఉల్లాసం కల్గించే ఉపన్యాసములు ఎన్నిచేసినను అహ్మదీయుల చెవులు మాత్రం నాఉపన్యాసం వినుటకే అలవాటు పడినవి. ఏవిధముగానైతే నా పిలుపును ఆచరిస్తారో, ఆవిధముగా మరే పండితుని పిలుపుపై ఆచరించడంలేదు. నావచనములు ప్రాధాన్యత కల్గినవని నేను భావించడం లేదు, కాని మీరు నా వచనములకు ప్రాధాన్యతను ఇస్తున్నారు.అందుకే మిమ్ము ఉపదేశించుచున్నాను. స్వయంగా మీరు ఆ వచనములను వినండి, చూడండి. మీలో తప్పక మార్పు కల్గుతుంది. మేము అనుభవంతో చెబుతున్నాము ఇంగ్లాండ్‌కు చెందిన చాలా కుటుంబాలు మురబ్బి గారు ప్రసంగ సారంశమును వినిపిస్తున్నాడు, ఆ ప్రసంగము మన వరకు చేరుతుంది, దానిని విన్నచో సరిపోతుంది, దానినే వినెదము అని భావించేవారు. కాని ఏప్పుడైతే వారి గృహాలలో ఆంటీన ఏర్పాటు చేసుకొని,వారందరు స్వయముగా నాప్రసంగమును వినడం ప్రారంభించారో వారిలో పుర్తిగా మార్పు కల్గినది. వారిలో చాలా మంది నేడే మేము అహ్మదియులమైనట్లుగా అనుభూతి చెందుచున్నామని నాకు ఉత్తరములు వ్రాయుచున్నారు. అమెరిక, కెనడ, ఇతర దేశాలలో నివసించే అహ్మదీయులందరి పరిస్థితులు ఇలానే గలవు. వారు ఇంతకు పూర్వము మరేదో భావించేవారు. కాని ఏవిధముగానైతే నేను శ్రమిస్తు మీకు శిక్షణ ఇచ్చుచున్నానో, అల్లాహ్ దయానుగ్రహములతో ఖురాను, హదీసుల విజ్ఞానాన్ని మీకు అందిస్తున్నానో, హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలను ఎంచుకొని మీముందు ప్రవేశపెడుచున్నానో, ఇదంతయు నా కర్తవ్యము. నాకే అల్లాహ్ ఈ అనుగ్రహమును ప్రసాదించుచున్నాడు. ఎందుకనగా అతడు నన్ను అహ్మదీయులకు అధిపతిగా ఎంచుకొనెను. ఇది అతని బాద్యతయే, నేను స్వయంగా ఏమి చేయలేను. అతడే నా వఛనములలో ఈ ప్రభావాన్ని కల్పించినాడు, అందుకే మీరు వినుటకు,దానిపై ఆచరించుటకు సిద్ధముగా నున్నారు. కావున ఒకమారు ప్రయత్నించి చూడండి.

ఒకవేళ మీలో స్వయంప్రతిపత్తిగా ప్రసంగాలు వినే అలవాటు ఆరంభమైనచో, జమాత్ చేసిన ఏర్పాట్ల వలన, లేదా స్వయంగా చేసుకొనిన ఏర్పాటు వలన గాని, ప్రతి అహ్మదీయ యువకుడు, వృద్దుడు, స్రీలు, పురుషులు, బాలబాలికలు అందరు కనీసం వారంలో ఒకమారు ఎం.టి.ఎ ద్వారా ప్రయోజనం పొందినచో, వారమంతయు ఎం.టి.ఎ చూడమని ఆదేశించను, కేవలం ఒకమారు ప్రయోజనం పొందినచో, వారమంతయు దాని అనుభూతి మీకు కల్గుతుంది. అందుకే ఈ ఆజ్ఞను ఒకమారు తప్పక శిరసా వహిస్తు జుమా ప్రసంగమును చూడండి, వినండి.

(బెల్జియం వార్షిక బహిరంగ సభ 3 మే 1998)


122 వ వార్షిక సభ ఖాదియాన్ (ప్రారంభించి 125 సంవత్సరములు) 26, 27, 28 డిశంబర్ 2016 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్

125 వ వార్షిక సభ ఖాదియాన్ కొరకు 26, 27, 28 డిశంబర్ 2015 శనివారము, ఆదివారము, సోమవారమును సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదించిరి. కనుక ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ శుభకరమైన సభలో పాల్గొనుటకు సంకల్పించి దుఆలతో సన్నాహాలు మొదలుపెట్టగలరు. ఈ దైవ సభతో సంపూర్ణ రీతిలో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఈ సభ శుభప్రదము, విజయవంతమగుటకు సత్య స్వభావికులు మార్గదర్శనము పొందుటకు కారణమగుటకు ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య ఖాదియాన్)


## ఈవిందును డిష్‌లో లీనమై ఆస్వాదించుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు ఏనాటినుండో ఒక అంతులేని కోరిక ఉండేది. అది ఏమనగా వారి గృహములకు నలు దిక్కుల అహ్మదియుల గృహములు ఉండవలెను, ప్రతి గృహమునకు వారి గృహమునుండి ఒక కిటికి తెరవబడి యుండవలెను. ప్రతీ అహ్మదియుని సంతోషం, దు:ఖం లో పాల్గొనవలెయును.

అల్లాహ్ అసంఖ్యాక అనుగ్రహముల వలన వారి కోరికను నెరవేర్చుతు మనకు ఎం.టి.ఎ లాంటి గొప్ప అద్భుతమైన ఆధ్యాత్మిక విందు భాగ్యము ప్రసాధించెను. ఆ అకాశపు బహుమానమును గౌరవిస్తు, దాని ద్వారా సరియైన ప్రయోజనాన్ని పొందవలసిన బాధ్యత మనందరిపైన కలదు.ప్రతి గృహములో ఏం.టి.ఎ ఏర్పాటు చేసుకున్నప్పుడు మరియు ఆ గృహములో నివసించే వారందరు దాని నుండి ప్రయోజనం పొందుచున్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది.అప్పుడే మనకు మన వంశంనకు క్రమశిక్షణ లబించును. ప్రత్యేకించి ఖలీఫా గారి కార్యక్రమములు, ప్రత్యక్షప్రసారాలు, జు:మా ప్రసంగములు మొ॥నవి మనకు, మనపిల్లలకు జీవనాధారములు.






Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz